# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మొద్దు

- రైతు బంధును నిలిపివేయించేందుకు కుట్ర
- సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటి ప్రచారం



నాగిరెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలు నమ్మొద్దని, ఆ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు విని ఆగం కావద్దని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి, బసవలింగేశ్వరకాలనీ, మార్కండేయనగర్, ప్రకాశ్‌నగర్, లక్ష్మణ్‌నగర్‌కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు రైతు బంధు పథకం నిలిపివేయించి రైతుల నోట్లో మట్టి కొట్టె ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న బీఆర్‌ఎస్ సర్కార్ కావాలా.. మోసం చేస్తున్న కాంగ్రెస్ కావాలా తెల్చుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యేగా తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు గునిగంటి మల్లేశంగౌడ్, సీత శ్రవణ్, జిల్లా నాయకులు తడక రమేశ్, అంకం పాండు, చింత కింది రమేశ్, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, గుండు మధు, కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, వరాయ కుమార్, పెద్దల చక్రపాణి, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, నర్సింహ, నుశ్రత్ సుల్తానా, అజ్జు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఎమ్మెల్యే పైళ్ల సతీమణి వనిత

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 28 : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని అన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క కవితారాఘువేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్, జిల్లా నాయకులు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘువేందర్‌రెడ్డి, అబ్బగాని వెంకట్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, సుబ్బూరు రమేశ్ పాల్గొన్నారు.

## పైళ్ల మన్వితరెడ్డి ఇంటింటి ప్రచారం

భువనగిరి సిటీ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కుమార్తె మన్వితారెడ్డి శనివారం పట్టణంలోని 19, 20వ వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పందిల్ల భాస్కర్, తాడురి భిక్షపతి, ఇండ్ల శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు.

# పోలింగ్ విధానంపై అవగాహన అవసరం

- కలెక్టర్ హనుమంతు కే జెండగే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 28 : పోలింగ్ విధానంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 8 మంది, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 10 మంది మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 31, నవంబర్ 1న భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నాలుగు బ్యాచులతో పోలింగ్ విధానంపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాచుకు 500 మంది చొప్పున మొత్తం 2 వేల మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఉంటుందని చెప్పారు. నవంబర్ 30న పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేపట్టడంపై శిక్షణ అందించాలని, అందుకోసం కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్లపై అవగాహన కలిగించి, ముఖ్యమైన అంశాలను వివరించాలని అధికారులకు సూచించారు. చెక్ లిస్టు ప్రకారం పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం, మార్క్ కాపీలు చెక్ చేసుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఏజెంట్ల నియామకం, ఓటు వేయడానికి వెంట తీసుకువచ్చే గుర్తింపు కార్డులపై అవగాహన కలిగించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు శిక్షణలో వివరించాల్సిన అంశాలను మాస్టర్ ట్రైనర్లకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరనాథ్‌రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

భువనగిరి కలెక్టరేట్ : అర్హులందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతు కే జెండగే ప్రజలకు సూచించారు. శనివారం పట్టణ పరిధిలోని రాయగిరిలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించిన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీపీ రాజేశ్‌చంద్ర, ఆర్డీఓ అమరేందర్, తాసీల్దార్ అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.



రాయగిరిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

# కల్తీ పదార్థాలు విక్రయిస్తే చర్యలు

- ఫుడ్ సేఫ్టీ అధికారులు



శాంపిల్స్ సేకరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 28 : పట్టణంలోని హోటళ్లలో కల్తీ పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి ఎం.సుమన్‌కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోటళ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. హోటళ్ల నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించామని, నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

# చేతి వృత్తి కళాకారులకు పెహచాన్ కార్డుల పంపిణీ



చేతి వృత్తి కళాకారులకు పెహచాన్ కార్డులను అందిస్తున్న రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని జలాల్పూర్ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో చేతి వృత్తి కళాకారులకు సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మి శనివారం 130 పెహచాన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతి వృత్తి కళాకారులు వృత్తిలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వరంగల్ క్లస్టర్ హ్యాండీక్రాఫ్ట్ ప్రమోషన్ ఆఫీసర్ ప్రవీణ్, వెంకటేశ్వర్లు, డిజైనర్ రాజేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

- మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ కిరణ్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 28 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొగిలిపాక, కేర్చిపల్లిలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కవిత, మంజుల, రమేశ్, భిక్షపతి, శంకరయ్య, విష్ణుచారి పాల్గొన్నారు.



ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌రెడ్డి



ఆలేరు రూరల్ : గుండ్లగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి



రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మహిళాధ్యక్షురాలు బాలలక్ష్మి

# గొంగిడి సునీతను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆలేరు, రాజాపేట, ఆత్మకూరు(ఎం), తుర్కపల్లి మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



ఆత్మకూరు(ఎం)పత్తి చేనులో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న మహిళా కూలీలు



తుర్కపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు